ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య

మెహిదీపట్నం, సెప్టెంబర్ 12 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దాడి చేయడం హేయమైన చర్య అని ఉద్యమకారుడు, కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. గురువారం లంగర్‌హౌస్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపైకి వెళ్లి దాడి చేయడం తగదన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే తన తోటి ఎమ్మెల్యేపై దాడి చేయాలనుకోవడం దారుణమన్నారు. గాంధీపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జీవన్‌సింగ్ డిమాండ్ చేశారు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 12 : ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతూ .. వందల సంఖ్యలో రోగులు వివిధ వైద్య సేవల కోసం గోల్కొండ ఏరియా ఆస్పత్రికి వస్తారని, అందరికీ వైద్య సేవలు అందించడానికి సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చిన్నపిల్లల కోసం, గర్భిణుల కోసం ప్రత్యేక విభాగాలతో సేవలు అందిస్తున్నామని సూపరింటెండెంట్ తెలిపారు.

ఎస్సీ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

అంబర్‌పేట, సెప్టెంబర్ 12 : తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్, రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఎస్సీ యువతకు ఐటీ హార్డ్‌వేర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లు ఆర్ఎస్‌టీ సీఈఓ రంజిత్‌కౌర్ తెలిపారు. డిప్లొమా, ఏదేని బీటెక్ ఉత్తీర్ణులై, 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. మూడు నెలలు కోర్సు ఉంటుందని, ఉచితంగా హాస్టల్, భోజన వసతి కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు 20 లోపు నల్లకుంట శివం రోడ్డులోని రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ పైన ఉన్న కార్యాలయంలో , సెల్ : 9246376667, 8639388102లో సంప్రదించాలని కోరారు.



బాగ్‌అంబర్‌పేట సీఈ కాలనీలో వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

లక్షా 28 వేలకు లడ్డు కైవసం..

పురానాపూల్, కార్వాన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడిని గురువారం నిమజ్జనం చేశారు. వేలం పాటలో 11 కేజీల లడ్డును ఐత కిశోర్ కుమార్ గుప్తా రూ.లక్షా 28 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, యాద శ్రీనివాస్ గుప్తా, ఉత్సవ చైర్మన్ బచ్చు భాస్కర్, అధ్యక్షుడు గుండా సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జగిని యాదగిరి పాల్గొన్నారు. - అబిడ్స్

నాంపల్లి కోర్టు ఆవరణలో..

నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్, సీనియర్ న్యాయవాదులు గణనాథుడికి పూజలు చేశారు. సీనియర్ న్యాయవాదులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాన్ని నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, ఉపాధ్యక్షులు, గోకుల్, రామాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మాజీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ చింతల కృష్ణ పాల్గొన్నారు.

బతుకమ్మకుంటలో అన్నదాన కార్యక్రమంలో వడ్డిస్తున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి

బాగ్‌లింగంపల్లిలో జై గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

లంబోదరుడికి.. ఘనంగా పూజలు

తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో నెలకొల్పిన వినాయక ప్రతిమకు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. -అబిడ్స్



బాగ్‌అంబర్‌పేట శ్రీనివాసనగర్ కాలనీలో వినాయకుడికి పూజలు చేసిన అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

గౌలిగూడలో అభినవ్ గౌడ్, వైష్ణవ్ గౌడ్, నిగమ్, శర్వాన్ సింగ్, మనోహర్, ప్రవేశ్, దర్శ్ రాఘవ్‌ల ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బీఆర్ఎస్ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్ గజమాలతో సన్మానించారు. – అబిడ్స్



వినాయక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ఉమా, అసోసియేషన్ ప్రతినిధులు

ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను బీఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్ గజమాలతో సన్మానించారు. - అబిడ్స్



ప్రేంనగర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములుముదిరాజ్, రామారావుయాదవ్

లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో పూజలలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

కార్వాన్ గిరకమైసమ్మ ఆలయం వద్ద వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న కూరాకుల కృష్ణ తదితరులు

లంగర్‌హౌస్ బాపూనగర్‌లో విజయ తెలంగాణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో...

మహంకాళి టెంపుల్ వద్ద పెద్ద పూజలు చేస్తున్న ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య

బాగ్‌లింగంపల్లిలో స్వామివారిని దర్శించుకుంటున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేశ్ ముదిరాజ్

గుడిమల్కాపూర్ ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లో వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ అధికారులు, పూల వ్యాపారులు

బీజేపీ గ్రేటర్ కార్యదర్శి రఘునాథ్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

భోలక్‌పూర్‌లో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న గ్రేటర్ బీఆర్ఎస్ నాయకుడు ఎంఎన్ శ్రీనివాస రావు

దుర్గా సేవా సంఘ్ బోయిని వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉస్మాన్‌షాహిలోని మండపంలో మహేష్ బ్యాంక్ డైరెక్టర్ గోవిందర్‌రాథి, వి. కిషన్ యాదవ్ పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. - అబిడ్స్

లింగంపల్లిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు

రాంనగర్‌లో ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి

దాడి చేసిన వారికి మర్యాదలా..

బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి,సెప్టెంబర్ 12: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీతో పాటు అతడి అనుచరులను అరెస్టు చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆయనకు సంఘీభావం తెలపడానికి ముఠా జయసింహ నేతృత్వంలో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు వై.శ్రీనివాస్, దీన్ దయాళ్ రెడ్డి, మహమ్మద్ అలీ, శివముదిరాజ్, శంకర్ గౌడ్, శ్యామ్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి,నితిన్, అరుణ్, రవి యాదవ్, సుధాకర్ గుప్తా, ప్రవీణ్ తదితరులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

కాళోజీ జయంతి సందర్భంగా..

పురస్కార గ్రహీతలతో డా.నామోజు బాలాచారి, పి.బడేసాబ్

రవీంద్రభారతి,సెప్టెంబర్12 : తెలంగాణ యాస, భాషకు జీవం పోసిన ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి అన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి, నక్క వెంకటమ్మయాదవ్, నక్కయాదగిరిస్వామి ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ ఫౌండేషన్,కుసుమ ధర్మన్న కళాపీఠం, గోల్కొండ సాహితి కళా సమితి ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలోని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను నిర్వహించారు. సాహితీ రంగంలో విశేష సేవలందించిన రామకృష్ణ చంద్రమౌళి, నారాయణస్వామి కనకయ్యలకు కాళోజీ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

చిక్కడపల్లి,సెప్టెంబర్ 12 : ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చిక్కడపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గజానంద్(24) వారం రోజుల క్రితం నగరానికి వచ్చి ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని ఓ హాస్టల్లో ఉంటూ అదే ప్రాంతంలో ఓ లాడ్జిలో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి లాడ్జి పైఅంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పోలీసులు చెప్పారు.

సనాతన ధర్మంపై అవగాహన కల్పించాలని ఎస్ఎస్‌కే సమాజ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు నగరి లక్ష్మీ నారాయణ్ అన్నారు. సమాజ్‌లో చిన్నారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. - అబిడ్స్

అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో యూత్ పార్లమెంట్

డీడీ కాలనీలో ఉన్న అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం యూత్ పార్లమెంట్, గ్రామ పంచాయతీ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు పాల్గొని వారికి కేటాయించిన వివిధ శాఖలను బాధ్యతాయుతంగా స్వీకరించారు. వ్యవసాయ, విద్య, రైల్వే, ఆరోగ్య, పర్యాటక శాఖలపై చర్చలు జరిపారు. ముఖ్య అతిథిగా పాఠశాల రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ రూపారెడ్డి, ఆపరేషన్ అండ్ టెక్నాలజి డైరెక్టర్ కౌశిక్‌రెడ్డిలు హాజరై వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. - అంబర్‌పేట

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అంబర్‌పేట పీటీసీలో పోలీస్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

గోల్నాక, సెప్టెంబర్ 12 : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అంబర్‌పేట పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి అన్నారు. గురువారం అంబర్‌పేట పీటీసీలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ' రోడ్డు ప్రమాదాలు.. నివారణ ' పై అవగాహన కార్యక్రమంలో మధుకర్ స్వామి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒ క్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అందుకు రహదారులపై విధిగా ట్రా ఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నిల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం బేగంబజార్ విద్యుత్ సబ్‌డివిజన్ డీఈ నెహ్రూనాయక్‌తో ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్వాన్, టప్పాచబుత్ర ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలపై చర్చించారు. అనంతరం విద్యుత్ సమస్యలు లే కుండా అధికారులు కృషిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. - మెహిదీపట్నం

చట్టాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్, 12 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో ర్యాగింగ్ అనే పెనుభూతాన్ని పారదోలేందుకు కలిసి కట్టుగా ముందుకుసాగాలని హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి స్పష్టం చేశారు. ఇబ్రహీంబాగ్ లోని వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత కులాలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాలి

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు

కాచిగూడ,సెప్టెంబర్ 12 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కులాలకు చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించి, అన్నివిధాలుగా ఆదుకోవాలని వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు అన్నారు.వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కులాలకు నామినేటెడ్ పదవులు ఇవాలన్నారు. చేనేతల ఆత్మహత్యలను నివారించాలని త్వరలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐడబ్లూఫ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేశ్, కర్నాటి అంజన్, బండారు ఆనందప్రసాద్, వి.రాజ్‌కుమార్,లక్ష్మీనర్సయ్య, రాజేశం, జి.శంకర్, వెంకటేశ్వర్‌రావు, బాలరాజు, జగన్, జ్ఞానేశ్వర్, లక్ష్మయ్య, సబిత, పరమేశ్, ప్రకాశ్, ఉమేశ్‌కుమార్, మల్లికార్జున్, నాగార్జున పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

మీర్జా మోసిన్ బేగ్ కుమార్తె చదువు నిమిత్తం గురువారం ఆమెకు పుస్తకాలను టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి విక్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు రాజ్‌కు మార్,కోశాధికారి బాలరాజ్,ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్

లీగల్ ఇండియా ట్రస్ట్ చైర్మన్,సుప్రీంకోర్టు న్యాయవాది కేఎస్ క్రిష్ణ సాయిదత్త ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమానికి బియ్యం బ్యాగులను విరాళంగా అందజేశారు.– సుల్తాన్‌బజార్

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా శారద కళాక్షేత్రం భావన కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో ఆరాధ్య ప్రియదర్శినిరెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. – రవీంద్రభారతి

సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సారథ్యం, భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యం, యువకళావాహిని ఆధ్వర్యంలో అక్కినేని శత జయంతి సందర్భంగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి నాటక పోటీలు గురువారం రవీంద్ర భారతిలో ప్రారంభమయ్యాయి.- రవీంద్రభారతి

బిల్డింగ్ పైనుంచి కిందపడి బాబు మృతి

కాచిగూడ, సెప్టెంబర్ 12 : ప్రమాదవశాత్తు బిల్డింగ్ నాల్గో ఫ్లోర్ నుంచి కిందపడి ఓ బాబు మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం కుద్బిగూడకు చెందిన అర్జున్ తాప కుమారుడు హరీశ్ తాప (నాలుగేండ్ల బాలుడు)నాల్గో ఫ్లోర్‌లో ఆడుకుంటూ కిందపడిపోగా, తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని హరీశ్‌తాపను మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

కళాశాలకు వెళ్లిన విద్యార్థి అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ వివరాల ప్రకారం రాంనగర్‌కు చెందిన గాలి జహ్నవి బర్కత్‌పురలోని శ్యామలాదేవి కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. బుధవారం జహ్నవి కళాశాలకు వెళ్లి ఇప్పటికీ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో తల్లి స్వరాజ్యలక్ష్మి గురువారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

రైళ్లల్లో దొంగతనం

లాల్‌గార్ స్పెషల్ రైల్లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్‌జైన్ వ్యాపారస్తుడు. జ్యోత్‌పూర్ – కాచిగూడ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య కామారెడ్డిలో బ్యాగు చూసుకునే సరికి ఆభరణాలు, రూ.4500, 2 సెల్‌ఫోన్లను దొంగిలించారు. గురువారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

మరో ఘటనలో..

హజ్రత్‌నిజామోద్దిన్ రైల్లో ఓ ప్రయాణికుడి ల్యాప్‌ట్యాప్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన ప్రవీణ్ హజ్రత్‌నిజామోద్దిన్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో బ్యాగు చూసుకునేసరికి ల్యాప్‌ట్యాప్ కనిపించలేదు. ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ నిమిత్తం హజ్రత్‌నిజామోద్దిన్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.